Title Code: TELTEL 02105

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

Malkajgiri | Volume: 2 Issue: 203 | Tuesday, October 29, 2024 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి: 2 సంచిక: 203 | మంగళవారం, అక్టోబర్ 29, 2024 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

విలేకరులు కావలెను
తెలంగాణ షాన్
తెలుగు దినపత్రిక
నందు రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇన్చార్జ్‌లు
మండలాల వారిగా విలేకరులు కావలెను
ఆసక్తి గల యువతీ యువకులు
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331

### జనవరి 22 నుంచి 31 వరకు తొలి విడత

## జెఇఇ మెయిన్

హైదరాబాద్: దేశంలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్స్(జెఇఇ) 2025 ప్రవేశ పరీక్షల వార్షిక క్యాలెండర్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) ప్రకటించింది. 2025 జనవరి 22 నుంచి 31 వరకు మొదటి విడత, రెండో విడత పరీక్షలు ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు ఎన్‌టిఎ వెల్లడించింది. జెఇఇ మెయిన్ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతాయి. ఈసారి కూడా గతంలో మాదిరిగానే రెండు విడతల్లో జెఇఇ మెయిన్ నిర్వహించనున్నట్లు ఎన్‌టిఎ తెలిపింది. తొలి విడత జెఇఇ మెయిన్ పరీక్షల దరఖాస్తుల ప్రక్రియ సోమవారం నుంచి నవంబర్ 22 వరకు కొనసాగనున్నాయి.



## వచ్చే ఏడాది జనగణన

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది జనగణన చేపట్టబోతున్నది. ఈ ప్రక్రియ 2026 వరకు కొనసాగవచ్చని తెలుస్తోంది. ఆ తర్వాత లోక్ సభ స్థానాల విభజన ప్రక్రియ ప్రారంభం కానున్నది. కోవిడ్ తర్వాత జనగణన ప్రక్రియ చేపట్టాలని ప్రతిపాదనలు వచ్చినా వాయిదా వేస్తూ వచ్చారు. గతంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తగిన సమయంలో జనగణన నిర్వహిస్తామన్నారు. కాగా ఈసారి డిజిటల్ సర్వే ఉంటుందన్నారు. గత ఏడాది ఏప్రిల్ లో భారత జనాభా చైనా జనాభాను అధిగమించిందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. చైనా జనాభా కన్నా భారత జనాభా 2 కోట్లు అధికంగా ఉందని అంచనా. అయితే దీనిపై ప్రభుత్వం మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



### జమ్మూకశ్మీర్ లో ఎన్ కౌంటర్...

## ఉగ్రవాది హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ లోని అఖ్నూర్ సెక్టార్ లో భారత భద్రతా బలగాలు ఓ ఉగ్రవాదిని హతమర్చాయి. ఘటనా స్థలంలో ఉగ్రవాది మృత దేహంతో పాటు ఓ ఆయుధం స్వాధీనం చేసుకున్నారు. అధికారల కథనం ప్రకారం, టెర్రరిస్టులు సోమవారం ఉదయం 6.30 గంలకు నియంత్రణ రేఖ వద్ద ఆర్మీ కాన్వాయ్ పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో వాహనం కాస్త దెబ్బతింది. జవాన్లందరూ సురక్షితంగా ఉన్నారు. టెర్రరిస్టులు తర్వాత అడవిలోకి పారిపోయారు. దాంతో సైనం భారీగా బలగాలను మోహరించి



గాలింపు చర్యలు చేపట్టింది. దాంతో ఓ ఉగ్రవాదిని హతమార్చారు. ఎదురు కాల్పులు 5 గంటలపాటు సాగింది. ఉగ్రవాదులు ఆదివారం రాత్రి సరిహద్దు దాటి అఖ్నూర్ వచ్చినట్లు సమాచారం.

### కుటుంబం, సమాజంలో మహిళల...

## పాత్ర కీలకం

ఖమ్మం: రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లో బస్టాప్ షెల్టర్, స్త్రీ టీ స్టాల్, కలెక్టరేట్‌లోని లేడీస్ లాంజ్, ఉద్యోగుల డైనింగ్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌జి మహిళా సభ్యులతో మాట్లాడిన డిప్యూటీ సిఎం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల మంజూరు గురించి వివరించారు. వడ్డీలేని రుణాలతో చేపట్టిన వ్యాపార కార్యకలాపాల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. వడ్డీలేని రుణాలపై అన్ని మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారతపై గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. మహిళలను మహా లక్ష్మిలుగా గౌరవిస్తారని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే వారికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.



## మహారాష్ట్ర ఎన్నికలకు మూడో జాబితా విడుదల చేసిన బిజెపి

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) తన అభ్యర్థుల మూడో జాబితాను సోమవారం విడుదల చేసింది. ఆ జాబితాలో 25 మంది అభ్యర్థులను పేర్కొంది. బిజెపి తన తొలి జాబితాలో 99 మంది పేర్లను, రెండో జాబితాలో 22 మంది పేర్లను ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. బిజెపి ఇప్పటి వరకు 146 మంది అభ్యర్థులను పేర్లను ప్రకటించింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎన్ సిపి చీఫ్ అజిత్ పవార్ శుక్రవారం 288 అసెంబ్లీ సీట్లలోని 11 సీట్ల విషయంలో మహాయుతి మిత్రపక్షాలు ఇప్పటికీ చర్చలు జరుపుతున్నాయని అన్నారు.



## కృష్ణపట్నం పోర్టులో ఉద్రిక్తత



**ముత్తుకూరు:** అదాని కృష్ణపట్నం పోర్టులో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కంటైనర్ టెర్మినల్ తరలింపు అంశం పైన పోరాటం చేస్తున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ విషయంపై పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ తో చర్చించేందుకు అఖిలపక్ష పార్టీ నాయకులతో కలసి సోమవారం ఆయన కృష్ణపట్నం పోర్టు వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో గోపాలపురం వద్ద పోర్టు పి ఆర్ ఓ వేణుగోపాల్ తో చర్చించి కృష్ణపట్నం పోర్టు పరిపాలన భవనం వద్దకు వెళ్లారు. సోమిరెడ్డి పర్యటనలో ఉన్నటువంటి మీడియా వాహనాన్ని కృష్ణపట్నం పోర్టు భద్రత సిబ్బంది అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ సెక్యూరిటీ అధికారి వాహనాన్ని నిలిపివేయడంతో వెనుక వైపున వాహనంలో ఉన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి దిగి వచ్చి అధికారులను ప్రశ్నించారు. మీడియా వాహనాన్ని ఎందుకు నిలిపివేశారని సెక్యూరిటీని నిలదీశారు. వాహనం నిలిపేసిన సెక్యూరిటీ అధికారిని పక్కకు నెట్టారు.

## విజయ్ తొలి సభపై విమర్శల హోరు

చెన్నై: ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం(టివికె) పార్టీ సిద్ధాంతాలను తమ పార్టీకి నకలుగా అధికార ద్రవిడ మున్నేట్ర కళగం(డిఎంకె) అభివర్ణించగా టివికె సిద్ధాంతాలు వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న సిద్ధాంతాల కలబోతగా ప్రధాన ప్రతిపక్షం అన్నాడిఎంకె వ్యాఖ్యానించింది. కాగా విజయ్ నాయకత్వంలోని పార్టీతో చేతులు కలిపే ప్రసక్తి లేదని నామ్ తమిళర్ కట్చి(ఎన్‌టికె) స్పష్టం చేసింది. పార్టీని స్థాపించిన తర్వాత మొట్టమొదటిసారి ఆదివారం బహిరంగ సభలో ప్రసంగించిన విజయ్ ప్రధానంగా అధికార డిఎంకెని, ఆ పార్టీ నాయకత్వాన్నే లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించారు. విజయ్ ప్రసంగంపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు సోమవారం స్పందించారు. తన పార్టీ సిద్ధాంతాలను, గవర్నర్ కార్యాలయం పట్ల తన వ్యతిరేకతను తెలియచేస్తూ విజయ్ చేసిన ప్రసంగం గురించి డిఎంకె నాయకుడు టికెఎస్ ఎళంగోవన్ స్పందిస్తూ అవన్నీ తమ సిద్ధాంతాలేనని చెప్పారు.



## సి-295 విమాన సదుపాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

వడోదర: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఇక్కడ గుజరాత్‌లోని వడోదరలో తన స్పానిష్ కౌంటర్ పెడ్రో సాంచెజ్‌తో కలిసి సి-295 విమానాల తయారీ కోసం టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను సంయుక్తంగా ప్రారంభించారు. సి-295 కార్యక్రమం కింద మొత్తం 56 విమానాలు ఉన్నాయి, వాటిలో 16 విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్ స్పెయిన్ నుండి నేరుగా డెలివరీ చేయబడుతోంది మరియు మిగిలిన 40 ఈ సదుపాయంలో నిర్మించబడతాయి, ఇది మొదటి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్. భారతదేశంలో సైనిక విమానాల కోసం. ఇది తయారీ నుండి అసెంబ్లీ, పరీక్ష మరియు అర్హత, డెలివరీ మరియు పూర్తి జీవితచక్రం యొక్క నిర్వహణ వరకు పూర్తి పర్యావరణ వ్యవస్థ యొక్క పూర్తి అభివృద్ధిని కలిగి ఉంటుంది. 2021లో రక్షణ మంత్రిత్వ శాఖ సంతకం చేసింది? 56 విమానాల సరఫరా కోసం స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ డిఫెన్స్ మరియు స్పేస్ ఎస్‌ఏతో 21,935-కోట్ల ఒప్పందం. ప్రారంభోత్సవ వేడుకలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, వడోదరలో తయారు చేసిన విమానాలను భవిష్యత్తులో కూడా ఎగుమతి చేస్తామని చెప్పారు. "టాటా-ఎయిర్‌బస్ తయారీ కేంద్రం భారత దేశం-స్పెయిన్ సంబంధాలను మరియు 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్‌ను బలోపేతం చేస్తుంది," వడోదరలో సి-295 విమానాల ఫైనల్ అసెంబ్లీ లైన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ అక్టోబర్ 2022 లో, చెప్పారు. టాటా సన్స్ మాజీ ఛైర్మన్ రతన్ టాటాకు కూడా నివాళులు అర్పించారు. టాటా ఈ నెల ప్రారంభంలో 86 ఏళ్ల వయసులో మరణించారు. "ఇటీవల, మేము దేశం యొక్క గొప్ప కుమారుడు రతన్ టాటా జీని కోల్పోయాము, అతను ఈ రోజు మన మధ్య ఉంటే, అతను సంతోషంగా ఉండేవాడు, కానీ అతని ఆత్మ ఎక్కడ ఉంటే, అతను సంతోషంగా ఉండేవాడు," అని అతను చెప్పాడు. ఈ కార్యక్రమంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ వాస్తవానికి 2012లో రతన్ టాటాచే రూపొందించబడింది.



# తెలంగాణ షాన్

## సంపాదకీయం

### స్వదేశీ ఉద్యమమా? మేక్ ఇన్ ఇండియానా?

ఆర్థిక అభివృద్ధిలో 10 సంవత్సరాల పాలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టే కాలానికీ, ఫలాలు అందుకునే కాలానికీ మధ్యగల కాలం. పదేళ్ల అంటే చాలా ఎక్కువే. ఈ పథకాన్ని ప్రారంభించిన పాలకులు పదేళ్లగా వారే అధికారంలో ఉండటం గమనార్హం. కానీ అభివృద్ధి మంత్రంగా స్వదేశీ ఉద్యమంగా చేపట్టిన మేకిన్ ఇండియా పథకం దేశంలో వివిధ రంగాల అభివృద్ధి స్థాయిని పెంచలేకపోయింది. ఈ పథకం పురోగమనానికి అనేక రంగాల అల్పాభివృద్ధి అవరోధాలే కారణమని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడం ఒకవైపు మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఉన్నాయి. దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడిదారులకు ముందుగా పెట్టుబడులు పెట్టలేరు. మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగతను కల్పించే బదులుగా నిరుద్యోగితను పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. ఆనాడు మహాత్మా గాంధీ బ్రిటిష్ పారిశ్రామికవేత్తల ఉత్పత్తులకు వ్యతిరేకంగా స్వదేశీ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు చేపట్టిన స్వదేశీ ఉద్యమం నేడు మన ప్రధానమంత్రి చేపట్టిన మేక్ ఇన్ ఇండియా రెండూ ఒక్కటేనా? గాంధీజీ ప్రకారం పెట్టుబడి దారీ వ్యవస్థ నిరుద్యోగాన్ని నిర్మూలించలేదు. పరిపాలనా విధానా లు, చట్టాల ద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం. అటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్య మార్గమే ఇప్పటి ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇది ఆయా దేశాల జాతీయ వాదానికి సంబంధించిన వాదన. దేశ జాతీయవాదం ప్రజల కోసం ఉండాలి గాని పెట్టుబడిదారుల లాభాల కోసం కాకూడదని గాంధీజీ అభిప్రాయ పడ్డారు. మనదేశంలో 1920 శతాబ్దంలో ఏర్పడిన జాతీయవాదం దేశ స్వాతంత్రం కోసం అన్ని కులాలను మతాలను కలుపుకొని వలస పాలనకు వ్యతిరేకంగా ఆవిర్భవించింది. మాకు బ్రిటిష్ ప్రజలతో ఎటువంటి వ్యతిరేకత లేదు. బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే వారి పెట్టుబడుల వలన మా దేశంలో ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగం పేదరికం ఏర్పడుతుందని మహాత్మా గాంధీ అన్నారు. ఇంగ్లాండులో పారిశ్రామిక విప్లవంతో పెట్టుబడుల్లో, ఉత్పత్తిలో పెరుగుతున్నాయి గానీ ఆదాయ అసమానతలు తగ్గలేదు. 1890లో గాంధీ లండన్ విశ్వవిద్యాలయంలో లా డిగ్రీ చదివేటప్పుడు ఈ విషయాన్ని స్వయంగా గమనించి వివరించారు. వలస పాలకు లు మనదేశంలో వసూలు చేసిందల్లా సముద్రాల్ని దాటించి పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండ్‌లో జరిగేటట్టుగా చూసుకున్నారు. మనదేశంలో ఆదాయాలు తగ్గి నిరుద్యోగం పెరిగింది. పెట్టుబడిదారీ విధానం చిన్న చిన్న ఉత్పత్తిదారులను నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెరిగేటట్లు చేస్తుందని గాంధీజీ అభిప్రా యం. ఈ క్రమంలోనే 1920లో బ్రిటిష్ పెట్టుబడిదారులను వ్యతిరేకించిన భారతీయ పెట్టుబడిదారులు తర్వాత బ్రిటిష్ పెట్టుబడిదారులతోనే లాలూచీ పడ్డారు. అందుకే స్వదేశీ విదేశీ ఫైనాన్స్ పెట్టుబడిదారుల చారిత్రక నేపథ్యం తెలుసుకోకుండా, వారి స్వలాభాపేక్షతో కూడిన జాతీయవాదాన్ని అర్థం చేసుకోకుండా మన ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమో..? ప్రస్తుత పాలకులు ఆలోచించాలి. తాము ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ప్రజల కోసమా? పెట్టుబడిదారుల కోసమా? అనే ప్రశ్న వేసుకోవాలి. రోజురోజుకు ప్రస్తుత పాలకులు గాంధీజీ ఆర్థిక విధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి. 2014 సెప్టెంబర్ 25న ప్రారంభించిన మేకిన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగతను పెంచాలని, అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని మన ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలి రోజుల్లోనే కోరుకున్నారు. పది వసంతాలు పూర్తయినాయి. 2014 నుంచి 2023 వరకు ఎఫ్‌డీఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఆటో మొబైల్ రంగంలో పురోగతి ఫార్మాసూటికల్ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారడం ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి రక్షణ రంగంలో కూడా స్వావలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు విద్యుత్, నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే సాగింది. దేశంలో పారిశ్రామిక రంగం తిరోగమనంలో పడింది అంటే డి ఇండస్ట్రియలైజేషన్ జరుగుతుందని చెప్పాలి. ఆనాడు గాంధీజీ స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టి దేశంలో స్వదేశీ పరమైన పారిశ్రామికీకరణ జరగాలని విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని, స్వదేశంలో ఉపాధిని పెంపొందించాలని కోరుకోవడం మన పాలకులు మరిచినట్టు ఉన్నారు.

## నాగార్జున కాలనీ నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

### - నామాల కృష్ణ, యావపురం రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**కాప్రా అక్టోబర్ 27 తెలంగాణ షాన్ ప్రతినిధి జి. ఆంజనేయులు** నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ఆదివారం కాలనీ అసోసియేషన్ ఎన్నికల కన్వీనర్ గా వ్యవహరించిన ఉప్పల లక్ష్మీకాంతయ్య, ఎలక్షన్ ఆఫీసర్ ఎమ్ఎస్ చారి లు ఈ మేరకు ప్రకటన చేశారు. అధ్యక్షులుగా నామాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యావపురం రవి, కోశాధికారిగా బి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం కరుణాకర్ రెడ్డి, బి గోపాల్ యాదవ్, ఎం మహేందర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా ఎం శ్రీశైలం, సయ్యద్ సాదిక్, నాగరాజుగౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా సాయి వివేక్, వెంకటేష్ గౌడ్, జాంగిర్ పాష లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. అందరం సమిష్టిగా కలిసి మెలసి పనిచేసి నాగార్జున నగర్ కాలనీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాలనీలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తమకు బాధ్యతలు అప్పజెప్పిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, నరసింగరావు, చిత్తయ్య, వెంకటేష్ ముదిరాజ్, బాల్ నరసింహ, వెంకన్న, విజయభాస్కర్, విష్ణు సాయి ప్రసాద్, సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి

### - ఎన్‌యుజేఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని



**వేములవాడ, అక్టోబర్ 28 – తెలంగాణ షాన్ ప్రతినిధి జి. ఆంజనేయులు** ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు, హౌసింగ్ సొసైటీలు, అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె. మల్లేశం, టీ. నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మల్లేష్, జి. గణేష్, చందు, సురేష్, నరేష్, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

## ఖాళీగా ఉన్న ప్రభుత్వభూమిలో పార్క్ ను ఏర్పాటు చెయ్యండి

### – సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజ్ గౌడ్** గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్లో ప్రజలకు ఉపయోగపడే విదంగా జగద్గిరిగుట్టలోని 348/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో పార్కు ను ఏర్పాటు చెయ్యాలని నేడు ప్రజవాని సందర్బంగా గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని,కాని అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్లోని రాజీవగృహకల్ప లో, పోలీస్ స్టేషన్ పక్కన,ఎదురుగా, అదేవిధంగా హెచ్ ఏం టి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉందని వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని




అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ మండల నాయకులు శేఖర్,ప్రసాద్ లు పాల్గొన్నారు.





## రాజీవ్ గృహ కల్ప ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం రాజీవ్ గృహ కల్ప కాలనీ నుంచి బాలానగర్ రూట్ లో నూతన బస్సు ను మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభంచేశారు. ఈ సందర్బంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్ ల కృషి తో జీడిమెట్ల డిపో ఒక బస్సు ప్రతి రోజు రాజీవ్ గృహకల్ప నుంచి వీలైనన్ని ట్రిప్పులు తిరుగుతుంది అని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ బస్సు ను వేయించడం జరిగింది అని అన్నారు. అందరు ఈ సదావకాశాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.





## ఘనంగా కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు









**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజ్ గౌడ్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. భౌరంపేట్ గ్రామం, ఇందిరమ్మ కాలనీ యొక్క యువకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి పూల మాలతో సత్కరించి, శాలువాలతో సన్మానించి మరియు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు



**కాప్రా అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జి .ఆంజనేయులు** 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకుడు జమ్మి గడ్డ, బి. జె. ఆర్. నివాసి శ్రీ కందుల లక్ష్మీ నారాయణ గారి కుమారుడు జ్యోతి బాబు ఎన్ఆర్ఐ కాలనీ లో నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారిని శుభాకాంక్షలు తెలియజేసిన బి జే ఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్ ఏ రహీం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మీడియా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్, కాప్రా కార్పెంటర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గొట్టిముక్కల నర్సింహ చారి, నాయకులు రవి నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్:** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజే శారు.






# కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు (ఎం) నేతాజీ యువజన మండలి సభ్యులు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజు గౌడ్:** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఎన్.వై ఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై ఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేష్, పలారం బండి మధు, మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పుష్పగిరి బస్తీలో నల్ల పోచమ్మ ఆలయ పునర్ ప్రతిష్ట



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 తెలంగాణ షాన్ ప్రతినిధి జెమిని నాగరాజ్ గౌడ్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబా నగర్ పుష్పగిరి బస్తీలో ఆదివారం నల్ల పోచమ్మ ఆలయ పునర్ ప్రతిష్ట ఘనంగా జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు పుష్పగిరి బస్తి నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు శాంతయ్య స్వామి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ శివ గౌడ్ ఇంటి నుండి అమ్మవారు కు ఘటం బోనం ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ శిఖర కలుశ దాతలు శివ గౌడ్, నరసింహ గౌడ్, కుటుంబ సభ్యులు కలిశాలను ఆలయ కమిటీకి అందజేశారు. పుష్పగిరి బస్తి యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పలహారం బండి ఊరేగింపు, అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆలయ కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ పుష్పగిరి బస్తి కమిటీ సభ్యులు బస్తివాసులు భక్తులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం




**జవహర్ నగర్, తెలంగాణ షాన్, అక్టోబర్ 28:** జవహర్ నగర్,పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మైగూడ చెందిన తల్లి పిల్లలు కనిపించడం లేదని జవహర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు. భూక్య వెంకన్న S/o లాల్ సింగ్, వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: లేబర్, కులం: ఎస్టి (లంబాడా), R/o శ్రీ లక్ష్మి కాలనీ, దమ్మాయిగూడ నుండి ఫిర్యాదు అందింది. కేసుకు సంబంధించిన వాస్తవాలు ఏమిటంటే, తాను రజితతో వెంకన్నతో ప్రేమ వివాహం చేసుకున్నానని, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: కార్మికుడు, ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నాడని ఫిర్యాదుదారుడు భూక్య వెంకన్న పేర్కొన్నాడు. ఆయన పెద్ద కూతురు రిషిక కొత్తగూడెంలో చదువుతోంది. సోమవారం రోజున 21:00 గంటలకు భార్యతో చిన్నపాటి గొడవ జరిగి రాత్రి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించాడు. సోమవారం నాడు , 02:30 గంటలకు ఫిర్యాదుదారుడు నీరు త్రాగడానికి నిద్ర నుండి లేచి, అతని భార్య మరియు ఇద్దరు పిల్లలు రితిక, వయస్సు: 04 సంవత్సరాలు, విఘ్నేశ్వర్ వయస్సు: 03 సంవత్సరాలు కనిపించడం లేదు. తెలిసిన అన్ని ప్రదేశాలలో మరియు బంధువుల ఇంట్లో వారి కోసం వెతికినా, అతను వారు కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వారి అదృశ్యంపై ఫిర్యాదుదారుడు నగేష్పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కావున అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసును నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సిటీ మొత్తం మెట్రో పరుగులు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని లో ఇప్పటికే మెట్రో రైళు ,, ప్రజా రవాణా వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు ఒక్క క్షణం తీరిక లేకుండా, మెట్రో రైళ్లు నిరంతరం హైదరాబాద్ సిటీలో చక్కర్లు కొడుతూనే ఉంటాయి. విద్యార్థులు, పలు ప్రైవేట్ జాబ్ లలో రాణించేవారికి మెట్రో రైలు సదుపాయం వరమని చెప్పవచ్చు. అటువంటి మెట్రో వ్యవస్థను హైదరాబాద్ నగరంలో మరింత విస్తృత పరిచేందుకు తెలంగాణ కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరికిందంటే అది మెట్రో రైలు వ్యవస్థతోనే. ప్రతి రోజూ లక్షల మంది ప్రయాణీకులు మెట్రో రైలులో ప్రయాణం సాగిస్తున్నారంటే, నగరవాసులు ఈ సదుపాయాన్ని ఏ మేరకు సద్వినియోగం చేసుకుంటున్నారో చెప్పవచ్చు. అందుకే కాబోలు మెట్రో రైళ్ల వ్యవస్థను మరింత విస్తృత పరిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూడు లైన్ల ఆధారంగా రవాణా వ్యవస్థలో విస్తృత సేవలు అందిస్తున్న మెట్రో.. ఇక మున్ముందు నగరంలోని అన్ని మూలలకు విస్తరించనుంది. ఈ మేరకు కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రులు ప్రకటించారు. సుదీర్ఘంగా సాగిన కేబినెట్ మీటింగ్లో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎం చర్చించారు. ప్రధానంగా మెట్రో రైలు రెండో దశ విస్తరణకు సంబంధించి డీపీఆర్ కు కేబినెట్ భేటీలో ఆమోదం లభించింది. ఇక మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి మొత్తం 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మించాలన్న ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలుపగా, నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్ నుండి శంషాబాద్, రాయదుర్గం నుండి కోకాపేట్, ఎంజీబీఎస్ నుండి చాంద్రాయణగుట్ట, మియాపూర్ నుండి పటాన్ చెరువు, ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఇలా మొత్తము 76.4 కిలోమీటర్ల మేరకు మెట్రో రవాణా వ్యవస్థను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు ఈ ప్రాజెక్టు కోసం రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి డీపీఆర్ ను కేంద్రానికి పంపించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం. కేబినెట్ భేటీలో తీసుకున్న ఈ నిర్ణయంతో హైదరాబాద్ నగరవాసుల మెట్రో పూర్తి కల నెరవేరుతుందని చెప్పవచ్చు. కేంద్రం నుండి ఆమోదం రాగానే, ఇక చకచకా మెట్రో రైలు రెండో దశ పనులు ప్రారంభం కానున్నాయని చెప్పవచ్చు.

# కేసీఆర్, కేటీఆర్ లను బయిటకు లాగిన...రేవంత్



**హైదరాబాద్ :** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పినట్లుగానే దీపావళికి ముందే తెలంగాణలో పొలిటికల్ బాంబు పేలింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టార్గెట్‌గా వేసిన స్కెచ్ సక్సెస్ అయింది. తెలంగాణలో దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలుతాయని ఇటీవల సియోల్ పర్యటనలో ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అవి చర్చనీయాంశమయ్యాయి. అందరూ కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ధరణి అక్రమాలకు సంబంధించి అరెస్టలు ఉంటాయని విశ్లేషకులు అంచనా వేశారు. కానీ రేవంత్ వేసిన స్కెచ్ మామూలుగా లేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యంగా వేసిన ఎత్తుగడ ఫలించింది. జన్వాడలోని కేటీఆర్ బావమరిది ఫాంహౌస్‌లో శనివారం రాత్రి పార్టీ జరిగింది. డీజే సౌండ్‌కు చుట్టపక్కల వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఫాంహౌస్ వద్దకు వెళ్లి తనిఖీలు చేయగా, ఏడు లీటర్ల విదేశీ మద్యంతోపాటు క్యాసినో పరికరాలు, ప్లేయింగ్ కార్డ్స్‌తోపాటు డ్రగ్స్ కూడా దొరికినట్లు వార్తలు వచ్చాయి. ఈ తనిఖీల్లో 41 మందిని పోలీసులు పట్టుకున్నారు. కౌన్సెలింగ్ తర్వాత విడుదల చేశారు. ఇక ఈ పార్టీ కేటీఆర్ బావమరిది ఫాంహౌస్‌లో జరగడం సంచలనంగా మారింది. తాము డ్రగ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టామని పదే పదే చెప్పే కేటీఆర్ బావ మరిది ఇంట్లో రేవ్ పార్టీ నిర్వహించడం సంచలనం రేపింది. ఫామ్‌హౌస్‌లో విదేశీ మద్యం దొరకడంతోపాటు కొకైన్, డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానించారు. దీంతో మరింతగా విచారణ చేసేందుకు ఫామ్‌హౌస్ యజమాని, కేటీఆర్ బావమరిది రాజ్‌పాకాలను విచారణకు పిలిశారు. అయితే రేవ్ పార్టీ భగ్నం తర్వాత రాజ్ పాకాలా పారిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. ఆయన తమ అదుపులో లేడని క్లారిటీ ఆచ్చారు. ఇక రాజ్ పాకాలతోపాటు ఆయన సోదరుడు శైలేంద్ర పాకాల ఇళ్లలో ఎక్సైజ్ అధికారులు సోదాలు చేశారు. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర స్పందించారు. ఆయన డీజీపీకి ఫోన్ చేసి సోదాలు ఆపాలని కోరారు. ఇదిలాఉంటే జన్వాడలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావ మరిది రాజ్‌పాల్‌కు 30 ఎకరాల్లో ఫామ్‌హౌస్ ఉంది. ఇందులోకి వెళ్లడం కూడా అంత ఈజీ కాదు. మూడు గేట్లు దాటుకుని వెళ్లాలి. ఈ ఫామ్‌హౌస్‌లో అక్రమ దందాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వారంతాల్లో పార్టీలు నిర్వహిస్తారని తెలిసింది. ఇక తాజా దాడిలో 21 మంది పురుషులు, 14 మంది మహిళలు పట్టుపడ్డారు. 35 మందితో మద్యం పార్టీ నిర్వహించినట్లు తెలిపారు. దాడి సమయంలోనే కొందరికి డ్రగ్ పరీక్షలు చేసిన ఒకరికి పాజిటివ్‌గా తేర్చారు. దీంతో విజయ్ మద్దూరిని ఎన్డీపీఎస్ కేసులో ఇరికించారు. ఇదిలా ఉంటే.. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలతో బిజీగా గడిపిన కేటీఆర్ స్పందించారు. బీఆర్ఎస్‌ను, తనను రాజకీయంగా ఎదుర్కొనలేక ఇలా చీఫ్‌గా వ్యవహరించారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ఇలా డ్రగ్స్ దాడి పేరుతో కలకల రేపడంతో గులాబీ నేతల్లో టెన్షన్ మొదలైంది. బీఆర్ఎస్ మానసిక స్థైర్యాన్నిదెబ్బ తయాలని అనుకున్నాడు. జన్వాడలో ఉన్నది తన ఫామ్‌హౌస్ కాదని కేటీఆర్ తెలిపారు. తన బావమరిది సొంత ఇంట్లో గృహప్రవేశం చేసిన సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనినే మీడియా రేవ్ పార్టీ, అని చిల్లర చేస్తోందని మండిపడ్డారు.

# హైదరాబాదీని మెచ్చుకున్న ఆనంద్ మహేంద్ర

**హైదరాబాద :** కార్పొరేట్ ప్రపంచానికి ఆనంద్ మహీంద్రాను కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే వారికి ఆనంద్ మహీంద్రా గురించి కొత్తగా చెప్పడానికి ఏమీ లేదు. తన సంస్థ ఉత్పత్తుల గురించి ప్రత్యేకంగా చెప్పే ఆనంద్.. తనకు నచ్చిన విషయాలను కూడా అదే స్థాయిలో ప్రస్తావిస్తారు..సోషల్ మీడియాలో తెగ యాక్టివ్ గా ఉండే ఆనంద్ మహీంద్రా.. ప్రపంచం నలుమూలలో జరిగే విషయాలను, సరికొత్త ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకొస్తారు. ఆ వీడియోలను, లేదా దానికి సంబంధించిన వ్యక్తులను సోషల్ మీడియా ప్రపంచానికి పరిచయం చేస్తారు. ఈ సందర్భంగా తనదైన వ్యాఖ్యానాన్ని దానికి జత చేస్తారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఆనంద్ మహీంద్రా తన ట్విట్టర్ ద్వారా సరి కొత్త విషయాన్ని నెటిజన్ల తో పంచుకున్నారు. హైదరాబాద్ నగరానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా విచిత్రమైన కార్లను తయారు చేస్తున్నాడు. వాటితో ఏకంగా మ్యూజియం ఏర్పాటు చేశాడు. రాసే పెన్ను, గీసే పెన్సిల్, వేసుకునే షూ, తుడిపే రబ్బర్, షార్ప్ నర్ ఆకారాలలో కార్లను రూపొందించాడు. అంతే కాదు గిన్నిస్ రికార్డుల్లోనూ తన పేరును లిఖించుకున్నాడు.సుధాకర్ చేసిన సూక్ష్మ "కారు" రూపాలు ఆనంద్ మహీంద్రా కు తెగ నచ్చాయి. ఆ మ్యూజియం కూడా అతడిని ఆకట్టుకుంది. దీంతో ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆనంద్ పంచుకున్నారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా దర్శనమిస్తోంది. వెరైటీగా ఉన్న కార్లను చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.. ఈ వీడియోను షేర్ చేస్తూ ఆనంద్ తనదైన శైలిలో ఓ కామెంట్ జత చేశారు. " ఈ ప్రపంచం వినూత్నంగా ఉండాలి.. అది మరింత నవ్యతను రూపొందించుకోవాలి.. అలా జరగాలంటే.. మన అభిరుచిని వ్యక్తం చేయాలి. అలాంటి వ్యక్తులు కచ్చితంగా ఉండాలి. ఈ వీడియోలో కనిపిస్తున్న వాహనం చాలా విచిత్రంగా ఉంది. ఇలాంటి వాహనాల పైన ఎవరికీ ఎలాంటి అభిరుచులు ఉన్నా వాటిని మేము సమర్థిస్తాం. నేను ఈసారి హైదరాబాద్ ఎప్పుడైనా వస్తే.. కచ్చితంగా ఇక్కడికి వెళ్లడానికి నా ప్రణాళిక రూపొందించుకుంటాను. ఇది ఆసక్తికరంగానే కాదు.. విచిత్రంగానే



కాదు.. సమ్మోహనానికి గురి చేసే ప్రయత్నం ఇది. ఎంతో అభిరుచి ఉంటే తప్ప ఇలాంటి పనులు చేయలేం. మన చుట్టూ ఇలాంటి వ్యక్తులు చాలా మంది ఉంటారు..కానీ వారు వెలుగులోకి రావడం అత్యంత అరదు. అందుకే అలాంటివారి ప్రతిభను మిగతా ప్రపంచానికి చూపించాలనదే నా తాపత్రయం.. ఇలాంటి ఆవిష్కరణలు మరిన్ని రావాలి. అప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. " ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు. కాగా, ఈ వీడియో ఇప్పటికే లక్షల్లో వీక్షణలను సొంతం చేసుకుంది. " వీడియో చాలా బాగుంది. కార్ల నమూనాలు ఇంకా బాగున్నాయి. మీరు వీడియో షేర్ చేసినందుకు ధన్యవాదాలు ఆనంద్ జీ" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## మృణాల్ ఠాకూర్ లక్కు బాగుందే.....!




తెలుగు ఎంట్రీని సీతారామం రూపంలో ఘనంగా జరుపుకున్న హీరోయిన్ మృణాల్ ఠాకూర్ కి ఆ తర్వాత హాయ్ నాన్న కూడా విజయం సాధించడం ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఇంకేం టాప్ లీగ్ లోకి వెళ్లిపోతుందనుకున్న టైంలో ది ఫ్యామిలీ స్టార్ ఇచ్చిన షాక్ మామూలుగా కొట్టలేదు. దాని వల్లే కెరీర్ డౌన్ కాకపోయినా అవకాశాలు, మార్కెట్ మీద విజయ్ దేవరకొండ మూవీ ప్రభావం చూపించింది.

నిజానికి కంగువలో సూర్య సరసన ముందు మృణాల్ నే అనుకున్నారట. అయితే డేట్ల విషయంలో వచ్చిన ఇబ్బంది వల్ల వదులుకోవాల్సి వస్తే ఆ ఛాన్స్ కాస్తా దిశా పటానిని వరించింది. తీరా చూస్తే కంగువలో తనుండేది చివరి ఇరవై నిముషాలు మాత్రమే అని తేలడంలో ఒకరకంగా మృణాల్ ఠాకూర్ నష్టపోయింది పెద్దగా లేదనే చెప్పాలి. అలాని సూర్యకు జోడి అయ్యే అవకాశం మిస్ కాలేదు. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో సూర్య చేయబోయే ఫాంటసీ థ్రిల్లర్ లో మృణాల్ నే ఎంపిక చేసినట్టు లేటెస్ట్ అప్డేట్.

ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు కానీ త్వరలోనే అనౌన్స్ చేయొచ్చు. ప్రస్తుతం కంగువ ప్రమోషన్లలో బిజీగా ఉన్న సూర్య దీని థియేటర్ రన్ అయ్యాక కొత్త సినిమాల అప్డేట్స్ ఇవ్వాలని నిర్ణయించుకోవడంతో అభిమానులు ఇంకో నెల రోజులు ఆగాల్సి ఉంటుంది. ఇక తెలుగులో చూస్తే మృణాల్ కొత్తగా సైన్ చేసిన ప్రాజెక్టులు లేవు. హిందీలో మాత్రం చెప్పుకోదగ్గ బిజీగానే ఉంది. పూజా మేరీ జాన్, హై జవానీతో ఇష్క్ హోనా హై, సన్ అఫ్ సర్దార్ 2, తుమ్ ఓ హెూ వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి.

## భూల్ భులయ్యా వేసుకోండి.. పుష్ప కటవుట్ అందుకోండి



పోటీ విపరీతంగా ఉన్నప్పుడు అపోజిషన్ ని తట్టుకోవడానికి రకరకాల ఎత్తుగడలు వేయాల్సి ఉంటుంది. అందులోనూ బాలీవుడ్ రిలీజ్ కోసం టాలీవుడ్ సినిమా సహాయం అవసరం పడిందంటే అంతకన్నా కిక్ ఏముంటుంది. వివరాల్లోకి వెళ్తే అంతగా ఏముందో అర్ధమవుతుంది. నవంబర్ 1 సింగం అగైన్, భూల్ భులయ్యా 3 ఒకే రోజు విడుదలవుతున్న సంగతి తెలిసిందే. వీటికి థియేటర్ల పంపకం పెద్ద తలనెప్పిగా మారింది. అంచనాలు, హైప్ రెండింటికి ఒకే స్థాయిలో ఉండటంతో ఒకటి తక్కువ ఒకటి ఎక్కువ అని చెప్పడానికి లేకుండా పోయింది. అందుకే డిస్ట్రిబ్యూటర్ ఒక తెలివైన ఆలోచన చేశాడు.

భూల్ భులయ్యా 3 హక్కులను ఏఏ ఫిలిమ్స్ తరఫున అనిల్ తదాని తీసుకున్నారు. తమ సినిమాకు సింగల్ స్క్రీన్లు ఇస్తే కనక డిసెంబర్ 5 విడుదల కాబోయే పుష్ప 2 ది రూల్ కటవుట్ ని ఉచితంగా ఇస్తానని ఆఫర్ చేస్తున్నారట. అలాని ఏదో ఆషామాషీగా కాదండోయ్. ఏకంగా 30 అడుగులు పొడవున్న అల్లు అర్జున్ బొమ్మ. దీంతో పలువురు ఎగ్జిబిటర్లు ఈ ఆఫర్ పట్ల ఆసక్తి చూపిస్తున్నారట. పుష్ప కున్న క్రేజ్ ని దృష్టిలో పెట్టుకుని కటవుట్ ఫ్రీగా వస్తుందంటే పబ్లిసిటీకి ఉపయోగపడటంతో పాటు థియేటర్ కు పెద్ద ఆకర్షణ తోడవుతుంది. పుష్ప 2 హిందీ హక్కులు సొంతం చేసుకున్న అనిల్ తదాని వేసిన మాస్టర్ ప్లాన్ ఇది. ఇదేదో బాగుంది కదూ. దీన్ని బట్టే పుష్ప మేనియా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో సమానంగా ఉత్తరాదిలోనూ విపరీతమైన హైప్ తెచ్చుకున్న బన్నీ సినిమాకు కెజిఎఫ్, కాంతార, ఆర్ఆర్ఆర్ స్థాయిలో ఓపెనింగ్స్, వసూళ్లు వస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కొత్త ప్రపంచాన్ని చూపించేక...



హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ నయన్ సారిక, తన్వీ రామ్ కథానాయికలు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మిస్తున్నారు.

దర్శక ద్వయం సుజీత్, సందీప్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.

## సాయిపల్లవి 'పీఆర్' వ్యాఖ్యలు వైరల్..!




బాలీవుడ్ హీరోయిన్ల పీఆర్ గిమ్మిక్స్ గురించి అప్పుడప్పుడూ వార్తలు బయటికి వస్తుంటాయి. వాళ్లు ఎయిర్ పోర్ట్‌లో అడుగు పెడితే చాలు సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు వైరల్ అయిపోతుంటాయి. తమకు తెలియకుండా ఇవి జరుగుతున్నట్లు కలరింగ్ ఇస్తుంటారు. కానీ ఇదంతా పీఆర్ టీమ్స్ మహిమ అని సౌత్ హీరోయిన్ ప్రియమణి గతంలో వెల్లడించింది.

ఇందుకోసం ప్రత్యేకంగా ఫొటోగ్రాఫర్లను నియమించుకుని సదరు ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యేలా చూసుకుంటారని.. తనకు కూడా ఇలాంటి ఆఫర్లు ఇచ్చారని, కానీ అంగీకరించలేదని ప్రియమణి వెల్లడించింది. ఇప్పుడు సాయిపల్లవి కూడా ఇలాంటి కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. బాలీవుడ్ హీరోయిన్లు నిత్యం వార్తల్లో ఉండేందుకు పీఆర్ టీమ్స్ ద్వారా ఎలా ప్రయత్నిస్తారో ఆమె వెల్లడించింది.

తన కొత్త చిత్రం 'అమరన్' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి మాట్లాడుతూ.. "బాలీవుడ్‌కు చెందిన ఓ వ్యక్తి ఇటీవల నాకు ఫోన్ చేశారు. నన్ను నేను ప్రమోట్ చేసుకోవడానికి, వార్తల్లో నిలవడానికి పీఆర్ టీంను నియమించుకుంటారా అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్ లైట్లో ఉండగలను. ప్రేక్షకులు తరచూ నా గురించి మాట్లాడుకుంటారు. కానీ దాని వల్ల నాకు ఎలాంటి ఉపయోగం లేదు అనిపించింది. ఎందుకంటే తరచూ నా గురించి మాట్లాడాలన్నా ప్రేక్షకుల విసుగు వస్తుంది. అందుకే నాకు అలాంటిదేమీ అవసరం లేదని చెప్పేశా" అని చెప్పింది.

## సూర్య చెప్పిన 'బ్యాంకు లోన్' కథ...



తమిళంలో టాప్ స్టార్లలో ఒకడు సూర్య. తెలుగులో కూడా ఆయనకు మంచి ఫాలోయింగ్, మార్కెట్ ఉన్నాయి. సూర్య తండ్రి శివకుమార్ కూడా నటుడే అయినా ఆయనది చిన్న స్థాయే. ఇలాంటి బ్యాగ్రౌండ్ నుంచి వచ్చి చాలా పెద్ద రేంజికి వెళ్లాడు సూర్య.

అన్న బాటలో నటనలోకి అడుగు పెట్టిన కార్తి సైతం స్టార్‌గా ఎదిగాడు. ఐతే సూర్య సినిమాల్లోకి అడుగు పెట్టే సమయానికి ఆయన కుటుంబానిది సాధారణ జీవనమే. సూర్య వల్లే ఆర్థికంగానే కాక అన్ని రకాలుగా ఆ కుటుంబం స్థాయి పెరిగింది. ఐతే తాను నటుడిగా స్థిరపడిపోవాలని, హీరోగా ఎదిగిపోవాలని సినిమాల్లోకి రాలేదని అంటున్నాడు సూర్య. తన తల్లి తండ్రికి తెలియకుండా తీసుకున్న బ్యాంక్ లోన్ తీర్చాలన్న లక్ష్యంతోనే తాను సినిమాల్లోకి వచ్చినట్లు సూర్య తాజాగా ఆసక్తికర విషయం వెల్లడించాడు.

"నేను చదువు ముగించిన వెంటనే ఓ గార్మెంట్స్ కంపెనీలో ఉద్యోగంలో చేరాను. మొదట 15 రోజులకు 750 రూపాయలు జీతంగా ఇచ్చారు. మూడేళ్ల తర్వాత నా జీతం 8 వేలకు పెరిగింది. ఒక రోజు నేను సొంతంగా కంపెనీ పెట్టాలని అనుకున్నా. కానీ నాన్న బాటలో ఇండస్ట్రీలోకి రావాలని మాత్రం అనుకోలేదు. ఐతే ఆ సమయంలో నాన్నకు తెలియకుండా అమ్మ 25 వేల రూపాయల బ్యాంక్ లోన్ తీసుకున్నట్లు నాకు చెప్పింది. ఆ లోన్ ఎలా తీర్చాలా అనుకుంటున్నపుడు ఓ సినిమాలో అవకాశం వచ్చింది. నేను ఇండస్ట్రీలోకి రావాలని, నటుడిగా ఎదగాలని కలలో కూడా అనుకోలేదు.

మా అమ్మకు ఆ 25 వేలు ఇచ్చి, నీ లోన్ తీరిపోయింది అని చెప్పడానికి అదే మార్గం అనుకున్నాను. అలా నా కెరీర్ మొదలైంది.

## గేమ్ ఆడబోతున్న బాలయ్య-చరణ్




గత మూడు సీజన్లలో అన్ స్టాపబుల్ షో కోసం రామ్ చరణ్ వస్తాడేమోనని ఫ్యాన్స్ తెగ ఎదురు చూశారు కానీ జరగలేదు. ప్రభాస్ ఎపిసోడ్ లో ఫోన్ లో ఆప్యాయంగా మాట్లాడుకోవడం చూసి మురిసిపోయిన ప్రేక్షకులు సైతం ఈ కాంబోని కోరుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకలో, బయట ప్రైవేట్ ఈవెంట్స్ లో బాలయ్య, చరణ్ ఎదురుపడినప్పుడు ఇద్దరి మధ్య జరిగే కెమిస్ట్రీ వీడియోల రూపంలో తెగ వైరల్ అయ్యింది. సో సహజంగానే ర్యాపో ఎక్కువ ఉందనేది అర్థమవుతుంది. ఆ క్షణం రానే వచ్చింది. బాక్సాఫీస్ బొనాంజా, మెగా పవర్ స్టార్ కలిసి పంచుకునే కబుర్ల కోసం రంగం సిద్ధమవుతోందని సమాచారం. షూటింగ్ ఎప్పుడనేది చెప్పలేదు కానీ త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నారు. జనవరి 10 గేమ్ చేంజర్ విడుదల కానున్న నేపథ్యంలో దాని ప్రమోషన్లకూ ఇది ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో సరైన టైంలో ప్లాన్ చేసుకుంటున్నారు.

అయితే సినిమా గురించి పక్కనపెడితే చరణ్ నుంచి బాలయ్య ఎలాంటి ప్రశ్నలకు సమాధానాలు రాబడతారోననేది ఆసక్తికరంగా మారింది.

ఏపీ డిప్యూటీ సీఎం కం బాబాయ్ పవన్ కళ్యాణ్ గురించి, నాన్న చిరంజీవితో బాలకృష్ణకు ఉన్న అనుబంధం, రెండు కుటుంబాల మధ్య స్నేహం, కొత్త సినిమా కబుర్లు లాంటి బోలెడు విషయాలు ఈ ఇంటర్వ్యూలో ప్రస్తావనకు రాబోతున్నాయి. నవంబర్ లో వచ్చే అవకాశాలున్న ఈ స్పెషల్ ఎపిసోడ్ కు భారీ వ్యూస్ వస్తాయని చెప్పడంలో సందేహం అక్కర్లేదు. మామూలుగానే తక్కువ మాట్లాడే చరణ్ అంత సీనియర్ బాలయ్య ముందు ఏ మేరకు ఓపెనవుతాడో చూడాలి.

## ఆ విషయంలో ఒత్తిడి లేదు.......!



హీరోయిన్‌గా అలరిస్తూనే నిర్మాతగానూ విజయం సాధించారు నటి కృతి సనన్. 'దో పత్తి' అనే చిత్రాన్ని నిర్మించి నిర్మాతగా తొలి హిట్‌ను అందుకున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హీరోయిన్స్ కాస్మోటిక్ సర్జరీలు చేయించుకోవడంపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు. 'మహిళలు ఎప్పుడూ అందంగా కనిపించాలని వారిపై ఒత్తిడి తీసుకురాకూడదు. అందంగా కనిపించడం కోసం శరీరభాగాలకు సర్జరీలు చేయించుకొనే వారి విషయంలో నేను తీర్పు ఇవ్వలేను. అది పూర్తిగా వారి సొంత నిర్ణయం. శరీరంలో ఒక భాగంలో మార్పు వచ్చినంతమాత్రాన అందంగా కనిపిస్తామన్న నమ్మకం మీకు ఉంటే ఏమైనా చేయించుకోవచ్చు.

మీరు తీసుకున్న నిర్ణయం వల్ల వచ్చే సమస్యలను కూడా మీరే ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ జీవితం, మీ ముఖం, నేను అలాంటి విషయాల్లో సలహాలు ఇవ్వను. నేను అందం విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురికాలేదు. మానసికంగా ఆనందంగా ఉంటే అదే మన ముఖంలో కనిపిస్తుంది. అందుకే ఎప్పుడూ ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తా. నేను తీసుకునే ఫొటోలకు కూడా ఫిల్టర్లు ఉపయోగించను' అని చెప్పారు. కృతి సనన్ ప్రధాన పాత్రలో నటించి నిర్మించిన 'దో పత్తి' తాజాగా నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో కృతి ద్విపాత్రాభినయంలో కనిపించారు. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. కవలలైన అక్కా చెల్లెళ్ల గురించిన రహస్యాలను వెలికితీసే పోలీసు అధికారి పాత్రలో కాజోల్ నటించారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్' పతాకంపై కృతి నిర్మించిన తొలి చిత్రమిది.

## అనుష్కతో త్వరలో 'భాగమతి 2'



టాలీవుడ్ హీరోయిన్ అనుష్క తన కొత్త సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. గతేడాది మిస్ షెట్టి..మిస్టర్ షెట్టి సినిమా తర్వాత ఆమె ఏడాది పాటు విరామం తీసుకున్నారు. మలయాళంలో ఆమె నటించిన 'కథనార్' చిత్రం త్వరలోనే విడుదల కానుంది. బాహుబలి-1 తర్వాత సైజ్ జీరో సినిమాతో ఆమె అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత చేసిన రుద్రమదేవి, నిశబ్దం వంటి సినిమాల్లో ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్లు చేశారు. వీటి తర్వాత సింగం 3, ఊపిరి, సోగ్గాడే చిన్ని నాయనా చిత్రాల్లో గెస్ట్ అప్పీరియన్స్‌లా మాత్రమే కనిపించారు. 2018లో వచ్చిన 'భాగమతి' చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. గతేడాది మిస్ షెట్టి..మిస్టర్ షెట్టి సినిమా తర్వాత ఆమె ఏడాది పాటు విరామం తీసుకున్నారు. మలయాళంలో ఆమె నటించిన 'కథనార్' చిత్రం త్వరలోనే విడుదల కానుంది. బాహుబలి-1 తర్వాత సైజ్ జీరో సినిమాతో ఆమె అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత చేసిన రుద్రమదేవి, నిశబ్దం వంటి సినిమాల్లో ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్లు చేశారు. కెరీర్ ఆరంభంలో వచ్చిన 'వేదం' వంటి కల్ట్ చిత్రాన్ని అందించిన క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మరో సినిమా షూటింగ్ తుది షెడ్యూల్‌లో కొనసాగుతోంది. ఆ తర్వాత 'భాగమతి'కి సీక్వెల్‌గా 'భాగమతి 2' పట్టాలెక్కనున్నట్లుగా సమాచారం.

Edited, Printed, Published and Owned by **Ramancharla Srikanth** & Printed at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **Title Code: TELTEL 02105**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: rcsrikanth143@gmail.com